# విధ్వంస

## వినిర్మాణ కవిత్వం



# ది మ్మి స

## వి ని ర్మా ణ  క వి త్వ ం

***

ప్రచురణ

'సింగిడి' తెలంగాణ రచయితల సంఘం

# DIMMISA

Poetry of Deconstruction
by Telangana Poets

Publication
SINGIDI Telangana Writers' Organization

ⓒ Telangana People

May, 2011

Cover Drawing, Letters & Design
Akbar

For copies
● Yousuf
10-1-639, Chintal Basti, KhairathaBad,
Hyderabad - 4
Cell: 98854 20027
● Pasunoori Ravinder
Plot No.406, Gulmohar Park Colony
Sheri Lingampally
Hyderabad-10
Cell: 77026 48825
E-mail: hcuravinder@gmail.com

● available at all literary book Centers

Price: 25/-

* **దిమ్మిస** వినిర్మాణ కవిత్వం

ట్యాంక్‌బండ్‌పైని
ఆ గద్దెల స్థానం ఇదిగో వీళ్లది..

***

సమ్మక్క సారక్క, కొమురం భీం, రామ్‌జీ గోండు,
చిందుఎల్లమ్మ, భాగ్యరెడ్డి వర్మ, టిఎన్ సదాలక్ష్మి, చాకలి ఐలమ్మ,
జె. ఈశ్వరీ బాయి, సంగెం లక్ష్మీబాయి, సుర్రా హుమాయున్ మిర్జా,
మహలకా బాయి చాందా, సర్వాయి పాపన్న, దొడ్డి కొమురయ్య,
షేక్ బందగి, షోయబుల్లా ఖాన్, తుర్రేబాజ్ ఖాన్, హుసేన్ షావలి,
మిద్దె రాములు, సుంకం అచ్చాలు, బి. శ్యాంసుందర్, అరిగె రామస్వామి,
సుద్దాల హనుమంతు, సుతారి బాబయ్య, బిఎస్ వెంకట్రావ్, కేవల్ కిషన్,
కృష్ణస్వామి ముదిరాజ్, జమలాపురం కేశవరావు,
సర్వజ్ఞ సింగ భూపాలుడు, విద్యానాథుడు, కందుకూరి రుద్రకవి, బద్దెన,
మారెన, వేములవాడ భీమకవి, గుణాఢ్యుడు, గోన బుద్ధారెడ్డి,
పాల్కురికి సోమనాథుడు, మల్లినాథ సూరి, పొన్నెగంటి తెలగన్న, వట్టికోట
ఆళ్వారుస్వామి, దాశరథి, కాళోజి, బండి యాదగిరి, అలీ యావర్ జంగ్,
మెహదీ నవాజ్ జంగ్, కొత్వాల్ వెంకట్రామారెడ్డి, కొండా వెంకట్రంగారెడ్డి,
రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, కులీ కుతుబ్ షా, ఇబ్రహీం కుతుబ్ షా,
ప్రతాపరుద్రుడు, మీర్ ఉస్మాన్ అలీఖాన్, రాజా నాయిని వెంకట్రంగారావు,
వానమామలై వరదాచార్యులు, ఆరుట్ల దంపతులు, షబ్నవీసు

తదితర

# తెలంగాణ వెలుగులకు...

**దిమ్మిస** *వినిర్మాణ కవిత్వం* *

# సకల ఆధిపత్యాలపై దిమ్మిస

తెలుగు వెలుగుల పేరుతో తెలంగాణ వైతాళికులను చీకట్లకు నెట్టిన దుర్మార్గాల మీద ఒక నిరసన ప్రకటన– విగ్రహాల కూల్చివేత.. ఆధిపత్య భావజాలంపై దిమ్మిస పోటు. ఈ చారిత్రక సంఘటనకు కారణమైన చరిత్రను మాట్లాడకుండా పైపైన నిందలేసే వాళ్లకు ఈ సంకలనమొక చెంపపెట్టు. నాలుగు కోట్లమంది ఆక్రందనలను పట్టించుకోని సీమాంధ్ర ఆధిపత్యాలకు ఈ కవిత్వమొక హెచ్చరిక. భాష పేరుతో ఇంకా మోసం చేయాలని చూసే దగుల్బాజీలకు ఇదొక గుణపాఠం.

ధ్వంసం ప్రతికూలాంశమనేది పాత మాట.

ధ్వంసం అనుకూలాంశమనేది కొత్త పాట.

అందుకే ధ్వంసం అనే మాట నిఘంటువుల నుంచి నిష్క్రమించి విధ్వంసమనే కొత్త మాట పుట్టుకొచ్చింది. ధ్వంసం నిర్మూలనకు సంకేతం. విధ్వంసం వినిర్మాణానికి సంకేతం. సకల విలువలను ధ్వంసం చేస్తేనే కొత్త విలువల స్థాపన సాధ్యం. కాంక్రీట్ స్తంభాల్లా పాతుకుపోయిన విలువల మీద ఉలులెత్తిన కోస్తాంధ్ర విప్లవవాదులు స్త్రీవాదులు ముస్లింవాదులు– విలపించడం విచిత్రం..

మీ విధ్వంసం వీరోచిత చర్య అయ్యి
మా విధ్వంసం విద్రోహ చర్య అవుతుందా?
చదవండి ఈ కవులేమంటున్నారో...

– 'సింగిడి' తెలంగాణ రచయితల సంఘం

ఏప్రిల్, 2011 –హైదరాబాద్

# దిమ్మిస కొట్టుడు గిట్ల..


| | | | |
|---|---|---|---|
| 1. అక్బర్ | ... | కవర్ బొమ్మ, అక్షరాలు, డిజైన్ | |
| 2. పసునూరి రవీందర్ | ... | బద్లా | 07 |
| 3. జిలుకర శ్రీనివాస్ | ... | కూలక తప్పదు | 09 |
| 4. గాదె వెంకటేష్ | ... | తెహరీఖ్ బండ్ | 11 |
| 5. వనపట్ల సుబ్బయ్య | ... | అటు పొద్దిటు పొడిచినా.. | 12 |
| 6. సుంకిరెడ్డి నారాయణరెడ్డి | ... | ఔను.. ఆ విగ్రహ మెందుగ్గీడ? | 14 |
| 7. యూసుఫ్ | ... | 'ధ్వంస రచన' | 17 |
| 8. సూరారం శంకర్ | ... | విముక్తి పోరు | 19 |
| 9. బెల్లంకొండ సంపత్‌కుమార్ | ... | పంతమేలరా | 21 |
| 10. రమేష్ హజారి | ... | కూల్నయి విగ్రహాలు కాదు | 22 |
| 11. సయ్యద్ ఖుర్షీద్ | ... | ధర్మాగ్రహం | 23 |
| 12. తమ్మనబోయిన వాసు | ... | ఇసాబ్ | 24 |
| 13. ప్రశాంత్ | ... | వలసవాది పొలిమేర దాటెలేరా | 28 |
| 14. ఒద్దిరాజు ప్రవీణ్‌కుమార్ | ... | నేనెప్పుడు నిర్దోషినే | 29 |
| 15. గుడిపల్లి నిరంజన్ | ... | నవ్వుతూ నడవలేం... | 30 |
| 16. సంబరాజు రవిప్రకాశరావు | ... | 'బాగా లేనివన్నీ...' | 32 |
| 17. పగడాల నాగేందర్ | ... | కల నెరవేరింది | 34 |
| 18. దిలావర్ | ... | ఏది విధ్వంసం? | 36 |
| 19. జ్వలిత | ... | సరిహద్దు ప్రయాణం | 38 |
| 20. రామా చంద్రమౌళి | ... | తొడను రహస్యంగా గిచ్చి | 40 |
| 21. పరిమళ్ | ... | ముక్కలవుతుంటయ్ | 41 |
| 22. గాజోజు నాగభూషణం | ... | తెగేదాక లాగితే... | 42 |
| 23. కొండపల్లి నీహారిణి | ... | వెదుకలాట | 43 |
| 24. జనజ్వాల | ... | విధ్వంసం ఇప్పుడు అనివార్యం | 44 |
| 25. బి.ఆర్. | ... | సంస్కృతి పేరు జెప్పి | 45 |

| | | | |
|---|---|---|---|
| 26. సుజాత సూరేపల్లి | ... | వి'గ్రహాల' విధ్వంసం | 46 |
| 27. అన్నవరం దేవేందర్ | ... | కట్ట మైసమ్మ | 49 |
| 28. దాసరాజు రామారావు | ... | మిలియన్ మార్చింగ్‌సాంగ్ | 50 |
| 29. కాంచనపల్లి రాజేందర్‌రాజు... | | మీలో చలనం లేనందుకే.. | 52 |
| 30. పొన్నాల బాలయ్య | ... | కుంపటి | 53 |
| 31. సిహెచ్.మధు | ... | గురి వివక్ష మీద | 55 |
| 32. తగుళ్ల గోపాల్ | ... | కాచుకో | 58 |
| 33. అంబటి వెంకన్న | ... | మహానిర్మాణానికే | 59 |
| 34. మల్లెగోడ గంగాప్రసాద్... | | ఈ వంక చూడు | 61 |
| 35. దానక్క ఉదయభాను | ... | బుద్ధుడి ప్రవచనం | 62 |
| 36. జూపాక సుభద్ర | ... | నా సేమంతి పొద్దులకు సెనార్తులు-63 | |
| 37. తైదల అంజయ్య | ... | రాతి సింహాసనంవైపు | 65 |
| 38. బెల్లి యాదయ్య | ... | కొత్తబుతువు | 67 |
| 39. సంపతి సోమయ్య | ... | కాలిపోతున్న గంజాయి తోట | 68 |
| 40. పి.రవికుమార్ | ... | మా రాష్ట్రం 'మా'దిగ | 70 |
| 41. ఎం.ఎ.బాసిత్ | ... | నిగ్రహ 'విగ్రహ' నీతివాక్యాలు సరే-71 | |
| 42. ఇక్బాల్ | ... | ఉత్సవ విగ్రహాలు | 72 |
| 43. పొట్లపల్లి శ్రీనివాసరావు | ... | పండంటి తెలంగాణ కోసం | 73 |
| 44. ఎన్.హరికృష్ణ | ... | ట్యాంక్‌బండ్ పునీతమైంది | 74 |
| 45. అన్వర్ | ... | శని గ్రహాలు | 75 |
| 46. బుచ్చిరెడ్డి | ... | వాడెవ్వడు.. వీడెవ్వడు | 76 |
| 47. సూర్య | ... | ఇంకా విధ్వంసం కాని వొక ప్రవాసం-78 | |
| 48. వర్షుల శివకుమార్ | ... | ధర్మాగ్రహం | 80 |
| 49. బైరెడ్డి కృష్ణారెడ్డి | ... | పిండ పతానం | 82 |
| 50. రావణ్ | ... | కాయకల్ప చికిత్స | 85 |
| 51. ఫైజ్ అహ్మద్ ఫైజ్ కవిత | | | బ్యాక్ కవర్ |


* **దిమ్మిస** వినిర్మాణ కవిత్వం

# బద్లా

-పసునూరి రవీందర్

కలల్ని కూల్చినోడు కట్టడాల గురించి మాట్లాడుతుంటడు
బతుకును పెకిలించినోడు బజాట్ల బరిబాతేశమేస్తడు
పిచ్చుకల తిరుగుబాటు చూసి
రాబందులకు న్యాయశాస్త్రం యాదికొస్తది
పాలకంకుల కమురువాసనకు రెండు కన్నీటి బొట్లు రాలవు
పెదాలు తెరుచుకోవు... నాలుకలు పిడచగట్టుక పోతయి
పెచ్చులూడిన ఆధిపత్య శిధిలాల కొరకు వలవల దు:ఖం
నెత్తురోడుతున్న పావురం ఒక్కటే
చెదిరిన గూడును తలుచుకుని కాళ్ళకు కత్తులను కట్టుకుంటది
పరాయి బుల్లితెరలు... అడ్డగోలు నాటకాలు
ఎప్పటిలాగే వేల వక్రీకరణలు
లక్షల వంకర రాతలు
మీ వెలుగులు సరే, మరి మా మీద కప్పిన చీకట్ల సంగతేంది???

నెత్తురు కనిపించని హత్యలు చేసిన జంధ్యాలు
చుండూరు సమాధుల సృష్టికర్తలు
కారంచేడు కడుపుకోతలు మిగిల్చిన లబ్దప్రతిష్టులు
చరిత్రను మాయం చేసిన వెలుగులు
మా గుండెల మీదెందుకు మీ బండలు???
పొద్దుపొడిసిన ప్రశ్నలకు
సమాధానం చెప్పని కుట్రల ఐక్యతలు
మౌన వ్రతాన్ని నెత్తికెత్తుకుంటయి!!

గాయం చేసిన కంటిరెప్ప
లోపల కనుపాప విలవిల

తీరం దాటిన అవరవయేండ్ల గాయిగాయితనం
ఇల్లుకాలినోడి బాధ...సుట్టకు నిప్పుదొరకనోనికి ఏం తెలుసు
నగరాలు తగులబడుతుంటే ఫిడేలు వాయించిన నీరోల వారసులు
నువ్వెప్పుడు నువ్వే...
నువ్వెప్పుడూ నేను కాలేవని మరోసారి రుజువు చేసినవ్...

మట్టిబొమ్మల కోసం దిక్కులు పిక్కటిల్లుతుంటయి
ఊరును మింగిన తిమింగలాల నోట
నీతుల వర్షం కురుస్తుంటది
వారెవ్వ.. రాతిగుండెల నటన రక్తి కడుతున్నది
నిండా మునిగి ఒడ్డుమీద నీతుల పురాణం
ఆధిపత్య ఆకాశం కింద గోతికాడి నక్కలు
అదే పనిగా కండ్లార్పకుండా చూస్తుంటయి
సందు దొరికితే
ఉత్తమ నటుల అవార్డుల కోసం పోటీపడుతుంటయి

నీతుల కింద తోడిన గోతులకు లెక్క అప్పజెప్పాలె
మహావీరుల చరిత్ర మీద మన్నుబోసినోళ్ల
ఇండ్ల సుట్టు కంపగొట్టాలె
బతుకును విషాదాల లోగిలిగా మార్చినోళ్ళ మీద
విచ్చుకున్న కత్తులమై లేవాలె
వెనుదిరిగి చూసుకుంటే చేతులకు తగిలిన చీకటిమీద
ఒక నిరసన ప్రకటించి
వెలుగు సూర్యుణ్ణి తలొక్క చెయ్యేసెనా గుంజుక రావాలె
సువర్ణాక్షరాలతో మట్టిబిడ్డలకు పట్టం గట్టాలె
ప్రపంచ పీఠభూముల మీద
మన ఆత్మగౌరవం, జెండై రెపరెపలాడాలె
ఇక మన బతుకంతా చరిత్రే!

* 77026 48825

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=226**